# GOVT. POLYTECHNIC, DHARMAVARAM

## ACADEMIC YEAR 2025-26

Andhra Pradesh State Board of Technical Education and Training


**NEWSLETTER-2026** ISSUE-1




## Principal's Message

Dear readers,

It gives me great pleasure to introduce the college Newsletter for the Academic Year 2025-26 of the Government Polytechnic, Dharmavaram. Since our establishment in 2008, our institution has been committed to delivering quality technical education through our two diploma programs — Electronics & Communication Engineering and Computer Science — each with an intake of 60 students. Our strength lies in the dedication and experience of our teaching staff, who continually strive to guide students towards academic excellence, practical competency, and ethical professionalism. NBA accreditation is another achievement for our institute.




## About Institution:

The Government Polytechnic Dharmavaram was establishment in 2008, institution has been committed to delivering quality technical education through two diploma programs — Electronics & Communication Engineering and Computer Science — each with an intake of 60 students. Located in the prime area of Tarakaramapuram, near the railway station, our college enjoys an accessible location that supports both students and faculty. The institution has three buildings Block A, B & C with all the laboratories and classrooms.

**Our institution is committed to delivering high-quality, industry-relevant academic programs that prepare students for technical careers and lifelong learning. Virtual class room facility is provided in each classroom by arranging projectors so has to enable students acquire the smart way of learning with the aim of providing practical knowledge ,all the classroom are well equipped and well furnished. We have established NPTEL; ISTE student chapters to enable students register different online courses through SAYAM portal and enhance their knowledge and skills. We have active NSS unit in the institution which gives many students opportunity to participating National level NSS programs and develop self discipline and service motto towards the nation.**

## Block-C




**This brings joy and amusement in every student. Independence Day, Republic Day, Fresher's Day and annual days bring fun and entertainment in all the way. It gives scope to explore the talent of the students. Cultural activities such as singing, classical dance and many more will be performed. There are many competitions like Essay writing, Elocution, sports and games for overall development of students, all the students participate with great enthusiasm to win prizes. Special contests are conducted to the students who can participate and win the trophies medals and many exciting prizes. Many students participate in TECHFEST and IPSGM regional level and state level; win many state level prizes for the institute. We are proud to declare that our institution is the first NBA accredited college in the Satya Sai District.**

# Organized world yoga day at GPT Dharmavaram 21.06.2025





<u>**ORGANIZED EK PED MAAKE NAAM PROGRAM**</u>



మీ 24 న్యూస్ | అనంతపురం
మండల వార్త

## ప్రతి ఒక్కరు పుడమి తల్లి యొక్క రుణం తీర్చుకోవాలి మై భారత్ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం

**మీ24న్యూస్, జూలై - 05** భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మైభారత్ మరియు ప్రగతి పథం యూత్ అసోసియేషన్, మరియు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ధర్మవరం ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆడిటోరియం నందు ఏక్ పేడ్ మా కే నామ్ పై యువతకు పెయింటింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జి జీ. శ్రీనివాసులు, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, ప్రిన్సిపాల్ జే. వి. సురేష్ బాబు, ఆంగ్ల అధ్యాపకులు వై. రాజేష్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత. కె.జయమారుతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవితం లో తల్లి తండ్రి గురువుల మీద భక్తి గౌరవాన్ని కలిగి ఉండాలి , ప్రతి ఒక్కరు తల్లి మీద ప్రేమతో వారి యొక్క ప్రత్యేక రోజులలో ఒక చెట్టు నాటి వాటిని సంరక్షించాలి అని పేర్కొన్నారు. అలాగే రాబోవు కాలంలో వర్ష కాలం వస్తుంది కనుక విరివిగా చెట్లను నాటి వాటిని సంరక్షించుకోవాలి అని పేర్కొన్నారు.

వేగవంతమైన **అనంతపురం మండల వార్తల** కోసం డౌన్లోడ్ మీ24న్యూస్(Mee24News) యాప్



# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు



**ధర్మవరం, పబ్లిక్ టుడే :** ధర్మవరం పట్టణంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ నందు వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం ఉదయం 10 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సురేష్ బాబు మాట్లాడుతూ 1875 సంవత్సరంలో బంకిం చంద్ర చటర్జీ గారు రచించిన ఆనందమఠం నవలలో వందేమాతరం అనే గీతం ఉద్భవించిందని ఆ ఒక్క పదబంధంతో వందేమాతరం అంటే మాతృభూమికి వందనం భారత స్వాతంత్ర ఉద్యమానికి ఒక ప్రేరణగా మారిందని. జాతీయ చైతన్యం దేశభక్తి స్వాభిమానానికి ప్రతీక ఆ కాలంలో బ్రిటిష్ పాలనలో ఉన్న భారతీయులు హృదయాల్లో స్వేచ్ఛ జ్యోతి వెలిగించిన గీతము వందేమాతరం అని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జీవి సురేష్ బాబు, డాక్టర్ ప్రదీప్ కుమార్, బాలస్వామి, డాక్టర్ హేమంజ, డాక్టర్ హరిబాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున, బోధనా సిబ్బంది బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

6:22 am

# <u>Conducted cluster level sports meet on 09.10.2025 at GPT Dharmavaram</u>






# యువతలో క్రీడా స్ఫూర్తిని కలిగించడానికి క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ : ప్రిన్సిపాల్ సురేష్ బాబు




ధర్మవరం, అక్టోబర్10. అక్షర టైమ్స్:- భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మైభారత్ అనంతపురం ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ జే.వి. సురేష్ బాబు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే. జయ మారుతి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డైరెక్టర్ డా. ప్రదీప్, ఇంగ్లీష్ అధ్యాపకులు వై. రాజేష్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. డి. మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడలలో రాణించాలి అని పేర్కొన్నారు. అలాగే క్రీడల ద్వారానే మానసిక శారీరక ఆరోగ్యంఉంటుందన్నారు. అలాగే యువత సామాజిక మాధ్యమాలకు అలవాటు పడి శారీరక శ్రమ చేయటం లేదు కనుక కనీసం రోజులో కొంత సమయం క్రీడలకు మరియు శారీరక శ్రమ కోసం కేటాయించాలి అని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడలలో గెలుపొందిన యువతకు కేంద్ర ప్రభుత్వం చే జారీచేసిన ప్రశంసా పత్రాలు, మెడల్స్ , ట్రోఫీలను బహుకరించారు, ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు పి. గోపి, అధ్యాపకులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఆరోగ్యాన్నిస్తాయి

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్నిస్తాయని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సురేశ్‌బాబు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆర్‌డీటీ మైదానంలో కేంద్ర మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కబడ్డీ, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపల్, రాష్ట్ర పతి అవార్డు గ్రహీత జయమారుతి, యువ నాయకులు మనిదీప్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రాజేశ్, కోచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# Fresher’s day celebrations









# ORGANIZED NSS SPECIAL PROGRAM AT POTHUKUNTA VILLAGE

## NSS SPECIAL CAMP

Organized NSS special camp at Pothukunta Village Dharmavaram Mandal from **01.12.2025 to 07.12.2025** under the guidance of NSS program Office Dr. D. Mallikarjuna, GPT Dharmavaram.

Schedule:

Day-1 **Inauguration & orientation session**

Day-2 **Swachh Bharat Program**

Day-3 **Awareness on Government Schemes**

Day-4 **Health & Medical Camp**

Day-5 **Plantation Program**

Day-6 **Awareness on seasonal diseases**

Day-7 **Cultural and valedictory program**

# ప్రభుత్వ పథకాల అవగాహనపై
# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రచారం



**ధర్మవరం, పబ్లిక్ టుడే :** పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం ( డిసెంబర్ 1 2025 నుండి డిసెంబం 07 2025) మూడవ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి డా.డి. మల్లికార్జున మార్గనిర్దేశంలో వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఆయుష్మాన్ భారత్, ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, గరీబ్ కల్యాణ్ యోజన, డిజిటల్ ఇండియా, బేటీ బచావో – బేటీ పడావో, స్వచ్ఛ భారత్ వంటి ప్రధాన ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన భారత రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్ (జల్‌శక్తి మంత్రిత్వశాఖ , మైగవ్ ఇండియా పురస్కార గ్రహీత – ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ), మారుతి ప్రసాద్ (భారత రాష్ట్రపతి పురస్కార గ్రహీత – జల్‌శక్తి మంత్రిత్వశాఖ), బాలసుందరి గారు (ధర్మవరం న్యాయవాది), డాక్టర్ ఉమా మహేశ్వరి (ధర్మవరం వైద్యురాలు) వాలంటీర్ల సేవా కార్యక్రమాన్ని అభినందించి, ప్రజల్లో అవగాహన పెంపులో యువత చూపుతున్న నిబద్ధతను ప్రశంసించారు. వాలంటీర్ల కృషికి గ్రామ ప్రజలు అందించిన సహకారంతో మూడవ రోజు అవగాహన కార్యక్రమం సజావుగా, సార్థకంగా పూర్తయింది.

# విజయవంతంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డిసెంబరు ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు నిర్వహించిన ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చివరి రోజు పోతుకుంట గ్రామంలో మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహనతో విజయవంతంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగిసింది అన్నారు. పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమంతో జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ జె.వి. సురేష్‌బాబు ప్రోత్సాహం, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి మల్లికార్జున మార్గనిర్దేశంలో వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి డ్రగ్స్, గుట్కా మద్యం వంటి మాదకపదార్థాలు వ్యక్తి, కుటుంబం, సమాజంపై కలిగించే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం వాలంటీర్లు ప్రదర్శించిన స్కిట్స్, సాంప్రదాయ నృత్యాలు , సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో చైతన్యం నింపాయి అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఉపమండల పరిషత్ అధికారి ఎలూరు వెంకటేష్ , ప్రధాన ఉపాధ్యాయులు వేణుగోపాల ఆచార్యులు, పంచాయతీ కార్యదర్శులు రామగొని మురళీ గౌడ్, భాస్కర్, గ్రామ సర్పంచ్ ఆంగజాల నాగవేణి , రాజశేఖర్ వాలంటీర్ల సేవాభావాన్ని అభినందించి, యువత సామాజిక బాధ్యతను ప్రశంసించారు.

పబ్లిక్ టుడే డిసెంబర్ 03, 2025

# విద్యార్థుల సేవా స్ఫూర్తితో స్వచ్ఛ భారత్







**ధర్మవరం, పబ్లిక్ టుడే:** పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి మల్లికార్జున్ పర్యవేక్షణలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం (01-12-2025 నుండి 07-12-2025) రెండవ రోజు "స్వచ్ఛ భారత్- పరిసరాల పరిశుభ్రత" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ జె.వి. సురేష్‌బాబు నాయకత్వంలో వాలంటీర్లు సేవా భావంతో రామాలయం నుండి మసీదు వరకు అనేక పరిసరాలు, ఆర్డిటి పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలు, అంజనేయ స్వామి ఆలయం, వెంచర్ కాలనీ, గుడివీధి తదితర ప్రాంతాల్లో చెత్త చెదారం , వ్యర్థ పదార్థాలు తొలగించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. అనంతరం ర్యాలీ ద్వారా గ్రామ ప్రజలకు పరిశుభ్రత, దోమల నివారణ, ఆరోగ్య సురక్షిత చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎ. నాగవేణి, పంచాయతీ కార్యదర్శి రామగౌని మురళీ గౌడ్ పాల్గొని వాలంటీర్ల సేవా కార్యాచరణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ. రాజశేఖర్ రోజంతా వాలంటీర్ల వెంటే ఉంటూ వారికి మార్గనిర్దేశం చేస్తూ ప్రోత్సహించారు. మరియు గ్రామస్తులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.



The NSS unit organized a special program focused on cultivating leadership qualities and fostering a spirit of service among students to contribute to nation-building. Through workshops, team-building exercises, and community service projects, participants learned practical leadership skills—communication, decision-making, and project management—while applying them in real-world social initiatives. The program emphasized civic responsibility, ethical leadership, and inclusive service, inspiring students to take active roles in their communities and become responsible citizens committed to the country's progress.



**ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి.. రాష్ట్రపతి అవార్డు గ్రహీత బి. జీవన్ కుమార్**

**మీ24న్యూస్, డిసెంబర్ - 04** ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మండలంలో ని పోతుకుంట గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం లో యువత కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిపించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. డి. మల్లికార్జున, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, జయ మారుతి, న్యాయ వాది బాలసుందరం, డాక్టర్ ఉమా మహేశ్వరీ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి అని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుంది కనుక ముక్యంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు వాటి పై అవగాహన కలిగి ఉండి మీరు ప్రజలకు వాటి గురించి వివరించి ప్రజలకు చైతన్యం కలిగించి, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా మీరు అవగాహన కల్పించాలి అని పేర్కొన్నారు ప్రభుత్వాలు యువత కోసం కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలు కల్పిస్తున్నాయి కనుక యువత కూడా వాటి గురించి తెలుసు కొని ఉన్నతంగా ఎదిగి వికసిత భారత దేశం కోసం కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పోతుకుంట గ్రామ ప్రజలు మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

వేగవంతమైన **అనంతపురం మండల వార్తల** కోసం డౌన్లోడ్ **మీ24న్యూస్(Mee24News)** యాప్

**- ప్రిన్సిపాల్ డాక్టర్ జేవీ సురేష్ బాబు**




**మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా.జె.వి.సురేష్ బాబు**

**దిశ, ధర్మవరం :** ఈ దేశం మనకు ఏమిచ్చింది అన్నది కాకుండా ఈ దేశానికి మనం ఏం చేశామన్నదే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ దేశసేవ చేయాలని ప్రిన్సిపాల్ సురేష్ బాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని మేజర్ పంచాయతీ పోతుకుంట గ్రామంలో సోమవారం ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ కార్యక్రమాన్ని గ్రామంలోని ఆర్టీటీ స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వాలంటీర్లను ప్రోత్సహిస్తూ తగిన జాగ్రత్తలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రామగౌని మురళి గౌడ్ మాట్లాడుతూ దేశానికి సేవ చేయడం ముఖ్యమని, విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డా.హరిబాబు సర్పంచ్ అంగజాల నాగవేణి, వార్డు సెక్రటరీ శంకర్ నారాయణ, మహిళా అధ్యక్షురాలు టి.వెంకటలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ మల్లికార్జున పాల్గొన్నారు.

దిశ

Tue, 02 December
https://epaper.dis

అనంత జనశక్తి
జనం కోసమే మా అక్షరం



# గ్రామ అభ్యున్నతికి అంకితమైన అవగాహన కార్యక్రమం




**-పోతుకుంట గ్రామంలో అవగాహన ర్యాలీతో చైతన్యం నింపిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు.**

**-శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, దోమల పెంపకాన్ని నివారించే చర్యలపై అవగాహన.**

**-పాల్గొన్న ఆర్డీవో మహేష్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

**ధర్మవరం డిసెంబర్ 6, అనంత జనశక్తి న్యూస్:**

పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం 01 నుండి 07వ తేదీ వరకు జరుగు కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ అభ్యున్నతికి అంకితమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి డా. డి. మల్లికార్జున మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మవరం ప్రిన్సిపాల్ జె.వి. సురేష్‌బాబు మార్గనిర్దేశంలో వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, దోమల పెంపకాన్ని నివారించే చర్యలు వంటి ముఖ్య అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ధర్మవరం ఆర్డీవో ఎ. మహేష్ మరియు ప్రిన్సిపాల్ జె.వి. సురేష్‌బాబు వాలంటీర్లకు సామాజిక సేవ ప్రాధాన్యం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ప్రజలకు చేరవేయాల్సిన సమాచారం వంటి

## Organized a health camp for girl students

## Dr Priyanka MBBS visited the institute on 09.12.2025






# Organized MSME awareness program on 15.12.2025






## Conducted Jagruthi Competitions on the eve of Swamy Vivekananda Birth anniversary Celebrations







Government polytechnic Dharmavaram
Feb 21, 2026 1:18:20 PM
Guttakindapalli
Dharmavaram
Andhra Pradesh



## Organized Awareness programs on road safety

- **Awareness Lecture on road safety (20.01.2026): An awareness guest lecture was organized in the college AV hall with 150 students and 15 faculty members in attendance. The resource person, Public Prosecutor Ms Balasundari madam along with the traffic police officials gave guest lecture covering key topics including adherence to speed limits, avoidance of mobile phone use while driving, importance of seat belts and helmets, and consequences of drunk driving.**



- **Pledge (24.01.2026):** All students and staff took pledge on road safety.



- **Awareness on Good Samaritan guidelines (30.01.2026):** Created Awareness on Good Samaritan guidelines and appreciated students who rendered service to road accident victims.



# Conducted Skill Hour on Drone Technology on 22.01.2026





# Organized a Guest Lecturer on 19.02.2026


# “From Silicon to Smartphone: The journey of a VLSI chip”

By Dr G. Reddy Hemantha,
Assistant Professor,
Department of Electronics and Communication Engineering,
MITS Deemed to be University,
Madanapalle, Andhra Pradesh, India





# ORGANIZED AWARENESS PROGRAM ON DRUGS



శ్రీసత్యసాయి జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2ne
way2.co/tpzv3

**ధర్మవరం: విద్యార్థులు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం**

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి ధర్మవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించార ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామి అవుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఓబిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

04:45 pm,16th Mar 2026


## Drug Awareness Program

**Date: 15.03.2026**

Drug awareness program was organized on 15.03.2026 at the institute Govt. polytechnic Dharmavaram. Inspector Chandramani of the Prohibition and Excise Department led a drug awareness session for diploma students, addressing health risks, legal implications, and support resources. The interactive event emphasized prevention and encouraged students to report concerns and access counseling services.

The session covered the risks of substance abuse, legal consequences, and available support services, and included interactive Q&A and educational materials. A total of 180 students attended, demonstrating strong engagement and interest in the topic. The program aimed to strengthen campus awareness and encourage students to seek help when needed.

## Organized a two day Faculty Development Program




SANKALP
ANDHRA PRADESH STATE
SKILL DEVELOPMENT CORPORATION
Sri Sathya sai (D).


Andhra Pradesh State
Skill Development Corporation
FACULTY DEVELOPMENT PROGRAM &
Interaction Session with Industries
SANKALP
10.00 AM
SANKALP
Ministry of Skill Development
& Entrepreneurship
ANDHRA PRADESH STATE
SKILL DEVELOPMENT CORPORATION
Sri Sathya sai (D).



FACULTY
& Interaction




SANKALP
ANDHRA PRADESH STATE
SKILL DEVELOPMENT CORPORATION
FACULTY DEVELOPMENT PROGRAM




**Innovation cell visit by Model School students**



## COLLEGE FAREWELL DAY CELEBRATIONS







DHARMAVARAM
AREWELL PA


GOVT POLYTECHNIC COLLEGE
DHARMAVARAM
FAREWELL PARTY


GOVT POLYTECHNIC COLLEGE
DHARMAVARAM

## DEPARTMENT OF TECHNICAL EDUCATION

## JOB ACHIEVERS' DAY-REPORT

1. Name of Polytechnic with Polytechnic code: Government Polytechnic, Dharmavaram (170)

2. Job Achievers' Day Date & Time: 16-4-26 10-30 am

3. Branch wise placements details:

| Sl No | Branch | Name of the Company | No. of offer letters issued to students | Package CTC(LPA) |
|---|---|---|---|---|
| 1 | CME | *CODEON TECHNOLOGIES PVT LTD, KARAKAMBADI RD, NEAR D-MART, TIRUPATI, AP* | 9 | 3.2 |
| 2 | CME | *KIA ANCILLARY UNITS, PALASAMUDRAM, PENUKONDA, SRI SATYA SAI (D), AP* | 42 | 2.35 |
| 3 | CME | *TATA ELECTRONICS PVT LTD, VASOOR, KRISHNA GIRI (D), TAMIL NADU* | 6 | 2.18 |
| 4 | ECE | ROYAL ENFIELD, CHENNAI | 47 | 2.46 |

4. Names of officials attended as guests: Sri J. Nagesh

5. Number of Parents attended: 16

6. Details of Industry representatives attended: NIL

7. Details of Polytechnic Alumni attended: 6

### JOB ACHIEVERS' DAY CELEBRATIONS AT GPT DHARMAVARAM


GOVT. POLYTECHNIC, DHARMAVARAM
JOB ACHIEVER'S DAY - 2026
JOB ACHIEVER'S DAY
GOVERNMENT POLYTECHNIC
DHARMAVARAM.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరము.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరంలో జాబ్ మేళా

**-32 మందికి ఉద్యోగాలు అవకాశాలు**





**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ చొరవతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్ మరియు సిడాప్ సంయుక్త గౌరవ శ్రీ దీపక్ రెడ్డి సీడాప్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 5 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళా ఇంటర్వ్యూలకు 56 మంది పాల్గొనగా అందులో 32 మంది 5 కంపనీలకు ఎంపికయ్యారు. అనంతరం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం ప్రాంతంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని ప్రత్యేకంగా యువత కోసం ఉపాధి మరియు శిక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉద్యోగ మేళా ద్వారా ధర్మవరం యువతకు నూతన అవకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల వారికి మరింత ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మూర్తి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ %జీ.ఎ%. సురేష్ బాబు, నైపుణ్యాభివృద్ధి అధికారి బి. హరికృష్ణ, ప్లేస్ మెంట్ అధికారి %ఖ% తేజ్ కుమార్, స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది మరియు సీడాప్ సిబ్బంది ఎంప్లాయిమెంట్ అధికారి మరియు కళాశాల సిబ్బంది బిజెపి నాయకులు అంగజాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన..



**విశాలాంధ్ర-ధర్మవరం :** పట్టణంలోని గుట్ట కింద పల్లిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని ప్రిన్సిపాల్ జే.వి.సురేష్ బాబు, ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఎంప్లాయిమెంట్ షీడాపు సంయుక్త అధికారి దీపక్‌రెడ్డి, సీడాప్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్‌చార్జి హరీష్‌బాబు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఈ జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 5 కంపెనీ ప్రతినిధులు హాజరు కావడం జరిగిందని 56 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా 32 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వారి స్వయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో శుభదాయకమని తెలిపారు. నిరుద్యోగులు ఇటువంటి జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవడం వల్ల వారి కాళ్ళ మీద వారు నిలబడి సంపాదించుకొనే అవకాశం ఉందని తెలిపారు. మున్ముందు కూడా మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ, ప్లేస్మెంట్ అధికారి తేజ కుమార్, ఏపీ స్టేట్ సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, సిడాప్ సిబ్బంది, ఎంప్లాయిమెంట్ అధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## FREE COACHING FOR POLYCET -2026 AT GPT, DMM

## ఏప్రిల్ 4వ తేదీ నుండి పాలిసెట్ ఉచిత శిక్షణ.. ప్రిన్సిపాల్ సురేష్ బాబు

**ధర్మవరం రూరల్ మార్చి 28 (సీమవార్త):** పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా కోర్సులలో ప్రవేశం కొరకు నిర్వహించ బడే పాలిసెట్ ప్రవేశ పరీక్ష కొరకు ఎప్రిల్ 4వ తేదీ నుండి ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ జే.వి. సురేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష వ్రాసిన, ఇదివరకే పరీక్ష పాస్ అయినా విద్యార్థులు అందరు అర్హులే అని తెలిపారు. ఉచిత శిక్షణకొరకు వచ్చే విద్యార్థులు పదవ తరగతి హాల్ టికెట్, పాలిసెట్ కు చేసుకొన్న దర్ఖాస్తు ను తీసుకొని నేరుగా పాలిటెక్నిక్ కళాశాల లో సంప్రందించ వలెను అని తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఈ ఉచిత శిక్షణ ఇవ్వబడుతుంది అని తెలిపారు. శిక్షణ కాలంలో స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.






సూర్య
www.suryaa.com
06 May 2026 - Page 6

## పాలిసెట్ పరీక్షల్లో ధర్మవరం విద్యార్థి గాండ్ల చరణ్యకు రెండవ ర్యాంక్
### –పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు



గాండ్ల చరణ్య జిల్లాలో రెండవ స్థానం. 664 ర్యాంకు.




పి ప్రణవ కార్తీక్. ధర్మవరం విద్యార్థి 809 ర్యాంక్

**శ్రీ సత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పాలిసెట్ పరీక్ష ఫలితాలలో ధర్మవరం పట్టణానికి చెందిన గాండ్ల చరణ్య శ్రీ సత్యసాయి జిల్లాలో రెండవ ర్యాంక్ సాధించడం గర్వంగా ఉందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలోమొదటి ర్యాంకులో హిందూపూర్ పట్టణానికి చెందిన కురబ గోవిందరాజులు 120 మార్కులకు గాను 113 మార్కులతో 575 ర్యాంకుతో మొదటి స్థానము, తదుపరి రెండవ స్థానంలో ధర్మవరం పట్టణానికి చెందిన గాండ్ల చరణ్య 120 మార్కులకు గాను 112 మార్కులతో 664 ర్యాంకు తో జిల్లా రెండవ స్థానం, తదుపరి మూడవ స్థానంలో హిందూపురం పట్టణానికి చెందిన శాల్వి ప్రవచన 120 మార్కులకు గాను 11 మార్కులు లతో 732 ర్యాంకులో రావడం జరిగిందన్నారు. తదుపరి ధర్మవరం పట్టణములోని పాలిటెక్నిక్ కళాశాలలో పామిశెట్టి ప్రణవ్ కార్తీక్ అనే విద్యార్థి ఉచిత కోచింగ్ తో తన ప్రతిభను పరీక్షలో ఘనపరిచి 120 మార్కులకు గాను 111 మార్కులు లతో 809 ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. తదనంతరం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ఆధ్యాపకుల బృందం ర్యాంకులు తెచ్చిన విద్యార్థులను అభినందించారు.

# POLYCET-2026

విజన్ అమరావతి
RNI NO. APTEL/2017/71488
VISION AMARAVATHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక

## పాలిసెట్ పరీక్షలకు కఠిన నియమాలు.. ఆలస్యానికి తావు లేదు




ధర్మవరం ఎప్రెల్ 24 (విజన్ అమరావతి)

పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం నిర్వహించనున్న పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ సురేష్ బాబు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని పరీక్ష పరిశీలకులు లక్ష్మీపతి, శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఏప్రిల్ 25న నిర్వహించే పాలిసెట్ పరీక్షకు ధర్మవరం కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కెహెచ్ డిగ్రీ కళాశాల, మోడల్ స్కూల్, బీఎస్ఆర్ బాలుర పాఠశాల (సంజయ్ నగర్), బాలికల పాఠశాల (సంజయ్ నగర్), శ్రీనివాస డిగ్రీ, పీజీ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 10 గంటల నుంచి పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తారని, ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష సమయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్ప్నర్, ప్యాడ్ తీసుకురావాలని సూచించారు. పరీక్ష హాల్‌లో క్యాలిక్యులేటర్లు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, జామెట్రీ బాక్సులు వంటి వస్తువులకు అనుమతి లేదని తెలిపారు. అందరూ సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.

విశాలాంధ్ర

# సజావుగా పాలిటెక్నిక్ పరీక్షలు



విశాలాంధ్ర–ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ఆరు పరీక్షా కేంద్రాలలో ఏపీ పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలు సజావుగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో 2092 మంది విద్యార్థులకు గాను 1922 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగిందని 92 శాతం నమోదు కావడం జరిగిందన్నారు. ఈ పరీక్షా కేంద్రాలలో జిల్లా పరిశీలకులు లక్ష్మీపతి, స్థానిక పరిశీలకులు శ్రీనివాసులు, తాసిల్దార్ సురేష్ బాబు, ఎంఈఓ గోపాల్ నాయక్, ఉప తాసిల్దార్ ఈశ్వరయ్య తదితర అధికారులు పరీక్షా కేంద్రాలలో తనిఖీలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఎండను దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులను కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో పోలీస్ సహారా కూడా నిర్వహించడం జరిగిందన్నారు. మరో 15 రోజులలో ఫలితాలు ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు. చీఫ్ సూపరింటెంట్లు, డివోలు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.